క్లుప్తంగా

నిధులు విడుదల చేయండి



జనగామ రూరల్: జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు రావల్సిన సంక్షేమ నిధులు వెంటనే విడుదల చేయాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాజారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం డీసీఎల్ ఎస్. రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. శ్రీనివాస్, అజయ్, దత్తు, సీతారాం పాల్గొన్నారు.

అభినాష్‌కు సేవారత్న పురస్కారం



జనగామ రూరల్: జిల్లాకు చెందిన కొత్తపల్లి అభినాష్ ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బీసీ సాధికారక భవన్‌లో మంగళవారం నాయీబ్రాహ్మణ జన సంస్థ అధ్యక్షుడు మురహరి శ్రీధర్ నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో అభినాష్ పురస్కారాన్ని హైకోర్టు అ డ్వకేట్ లింగం చేతుల మీదుగా అందుకున్నాడు.

కృతజ్ఞతలు

జనగామ రూరల్: జనగామలో సోమవారం నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రజలకు ఎంపీపీ మేకల కళింగ రాజు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం శామీర్‌పేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనకు అన్ని వర్గాలు నుంచి పూర్తి మద్దతు ఉందని అన్నారు. ఓబుల్ కేశాపూర్ ఎంపీటీసీ కోమ్ముసుజాత జగదీష్, డానియల్, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

నియామకం

స్టేషన్‌ఘన్‌పూర్: తానేదార్‌పల్లి బీజేపీ గ్రామ అధ్యక్షుడిగా ఆకుల నవీన్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు గట్టు కృష్ణ, ప్రధాన కార్యదర్శి భాస్కుల ఆరోగ్యం తెలిపారు. ఈ మేరకు గ్రామంలో మంగళవారం నవీన్‌కు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, ఆరోగ్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేలా శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

ఎన్నిక

దేవరుప్పుల: కడవెండిలో ఏఐటీయూసీ (హమాలీ) నూతన కార్యవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జీడి నర్సింహ, మేడబోయిన భిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల సుధాకర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునారు. ఉపాధ్యక్షులుగా మైనాల అశోక్, సహాయ కార్యదర్శిగా దొండిక భిక్షపతి, కోశాధికారిగా భాషిపాక కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా భాషిపాక నవీన్, కుమార్, మేడబోయిన నరసింహ, చింత మహేష్, దండెంపల్లి యాదగిరి ఎన్నికయ్యారు.

'బీజేపీ గెలుపు ఖాయం'

కొడకండ్ల: విజ్ఞులైన ప్రజల ఆశీర్వాదంతో త్వరలో జరిగే ఎన్నికల్లో పాలకుర్తిలో బీజేపీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగాపురం, రామన్నగూడెం, మొండ్రాయి గ్రామాల్లో గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపట్టారని, మోసపూరిత బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల మాయమాటలు నమ్మితే గోసపడక తప్పదన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, మండల అధ్యక్షుడు ఉపేందర్, రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లు, కూనూర్, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఆంజనేయులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్‌లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరిక

కొడకండ్ల: సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి అధిక సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మంత్రి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏడునూతుల, పాకాల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జ్యోతి, మార్కెట్ చైర్మన్ రాము, మండల ఇన్‌చార్జ్ భానుకిరణ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో మంత్రి

బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం

పాలకుర్తి: ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం పాలకుర్తిలోని పార్టీ కార్యాలయంలో పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తిర్మలగిరికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కూటికంటి నరేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు చేరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నాగిరెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ యాకాంతరావు, మార్కెట్ చైర్మన్ రాంబాబు, మాజీ సర్పంచ్ రాజు, సొసైటీ డైరెక్టర్ రాజు, ఉప సర్పంచ్ పర్శరాములు, నరేష్, రజనీకాంత్, సదయ్య, ప్రశాంత్, రాజు, సతీష్, షామిల్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే 'ఆరు గ్యారంటీ'లు

రఘునాథపల్లి: బీఆర్‌ఎస్ విధానాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదల మెరుగైన సంక్షేమానికి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మేకల నరేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని అశ్వరావుపల్లిలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు గ్యారంటీ స్కీంలపై పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో అశ్వరావుపల్లిలో రిజర్వాయర్, గ్రామంలో సీసీ రోడ్లు, మౌలిక వసతుల కల్పన జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలంతా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు లొకుంట్ల ప్రవీణ్, ఎంపీటీసీలు రచ్చ సోమనాథ్, గుగులోత్ కొమురెల్లి, పేర్ని రవి, గూడెల్లి సురేష్, జీడికంటి రాజ్‌కుమార్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, నీలం యువరాజ్, వేణు, స్వామి పాల్గొన్నారు.



గ్యారంటీ పథకాలను వివరిస్తున్న నరేందర్

కాంగ్రెస్ హయాంలోనే ప్రజాస్వామ్య విలువలు



దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజాస్వామ్య విలువలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరులో మున్‌పహాడ్, కామారెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామ బాధ్యులు జోగు యాకన్న, ఓడపల్లి పుల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్‌ఎస్ గ్రామ కార్యదర్శి చింత కుమార్, యువజన నాయకులు మామిడి మధు, యాకయ్య, చింత చంద్రమ్మ, ముత్తమ్మ, మున్‌పహాడ్ వార్డు సభ్యులు వడ్రె రాజు, జోగు లక్ష్మయ్య, వెంకన్న, ఎల్లేష్, భిక్షమయ్య, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు పారుపల్లి శ్రీను, రామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

బచ్చన్నపేట: బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మండలంలోని పడమటికేశ్వాపూర్ నాయకుడు జంగిటి రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడినామని తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం కేసీఆర్ సభలో లక్ష్మయ్యతో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నామని అన్నారు.

పన్నులు వసూలు చేయాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో ఇంటి, నల్లా పన్నులను వసూలు చేసి జీపీ రికార్డుల్లో కార్యదర్శులు నమోదుచేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. మంగళవారం పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పల్లె ప్రగతి పనులను పరిశీలించి భోనకొల్లూర్‌లో జీపీ రికార్డులను తనిఖీ చేశారు.

అధికార పార్టీ కౌన్సిలర్ దౌర్జన్యం

● గుడిసెను కూల్చిన వైనం

జనగామ: జిల్లా కేంద్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో తలదాచుకుంటున్న పేద కుటుంబంపై అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ మంగళవారం దౌర్జన్యానికి పాల్పడ్డాడు. వారు నివసిస్తున్న గుడిసెను కూల్చేసి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. గుడిసె కూల్చి వేయొద్దని కాళ్లా వేళ్లా పడ్డా కనికరించ లేదని జనగామకు చెందిన ప్లాస్టిక్ డబ్బాల వ్యాపారం చేస్తున్న వై.లక్ష్మి కన్నీరుమున్నీరుగా విలపించారు. పట్టణంలోని సిద్దిపేట రోడ్డు కోర్టు సమీపంలో రోడ్డు పక్కన గుడి సె వేసు కొని జీవనం కొనసాగిస్తుంటే 5వ వార్డు కౌన్సిలర్ దేవరాయ నాగరాజు తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బాధితురాలు వాపోయారు. గుడిసె ఖాళీ చేయాలని దౌర్జన్యంగా కూల్చివేశాడన్నారు. తన కూతుళ్లతో పాటు మనువరాళ్లు మొత్తం కలిపి పది మంది ఆడబిడ్డలను పెంచి పోషిస్తున్నామన్నారు. కూతురు, అల్లుడు చనిపోగా, వారి ముగ్గురు సంతానం కూడా తనవద్దనే ఉంటున్నారని వీరందరికి పెద్ద దిక్కుగా కొడుకు ఒక్కడే మగదిక్కుగా ఉన్నారన్నారు. కౌన్సిలర్‌ను బతిమిలాడినా కనికరించకుండా గుడిసెను కూల్చివేశాడని విలపించారు. ఇంతటితో ఆగకుండా తమపై దుర్భాషలాడుతూ దాడి చేసే ప్రయత్నం కూడా చేశాడని ఆరోపించారు. డబుల్ బెడ్రూం ఇంటికి దరఖాస్తు చేసుకున్నా, ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు.



గోడు వెళ్లబోస్తున్న బాధిత కుటుంబ సభ్యులు



కూల్చి వేసిన గుడిసె

కౌన్సిలర్ అరాచకాలు మితిమీరి పోతున్నాయి..

అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ దేవరాయ నాగరాజు అరాచకాలు మితి మీరిపోతున్నాయని, నిరుపేద కుటుంబం పైన దాడి చేసి, వారు నివసిస్తున్న గుడిసెను కూల్చి వేయడం ఏంటని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అధికార యంత్రాంగం సీరియస్‌గా పరిగణలోకి తీసుకుని కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట నాయకులు ముజ్జు, పాష, ప్రకాష్ యాదవ్, ఉమేష్, దిలీప్, అరవింద్, రాజు ఉన్నారు.

వాహనాల తనిఖీ

నర్మెట: వాహన దారులు హెల్మెట్ లేకుండా నడపొద్దని సీఐ సాయి రమణ, ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ, డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వాహనాలపై ట్రిపుల్ రైడింగ్, అతి వేగంతో వెళ్లకూడదన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనాల్లో రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని, ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు చూపించాలన్నారు. కానిస్టేబుళ్లు ప్రవీణ్, రమేష్, ధనుంజయ్, గట్టయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

లక్ష ఓట్ల మెజార్టీయే లక్ష్యం



రఘునాథపల్లి: మాట్లాడుతున్న అజయ్

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి లక్ష ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దుబ్బాక నాగేష్ ఆధ్వర్యంలో బూత్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పేదలకు మేలు చేకూరేలా ఉన్న పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఓటరుకు వివరించాలని సూచించారు. జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, సర్పంచ్ పోకల శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, ఎండీ బాషుమియా, యాద రాములు, బిర్రు మధు, ద్యావర యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: మాట్లాడుతున్న సుదర్శన్

కడియంకే దళిత సంఘాల మద్దతు

చిల్పూరు: నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కడియం శ్రీహరికే మండల దళిత సంఘాల మద్దతు ఉంటుందని సంఘం మండల నాయకుడు ఇల్లందుల సుదర్శన్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలోని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ నివాసంలో మంగళవారం నిర్వహించిన మండల దళిత సంఘాల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో మండల కేంద్రంలో దాదాపు 2,500 మంది దళిత సంఘాల కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని, ఆ కార్యక్రమానికి కడియం ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. ఇల్లందుల విజయ్, హరిబాబు, గంగారపు రాజు, యాదగిరి, ఎడ్ల మల్లయ్య, పోషయ్య, శ్రీను, కర్ణాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప

బచ్చన్నపేట: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనగామ సభ సీఎం కేసీఆర్ బచ్చన్నపేటకు ఎలాంటి వరాలను ఇవ్వలేదని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాగేష్, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

స్థానిక వీడియోగ్రాఫర్లకు అవకాశం ఇవ్వాలి

దేవరుప్పుల: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను చిత్రీకరించే అవకాశాన్ని స్థానిక వీడియోగ్రాఫర్లకు కల్పించాలని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు వీరునాయక్ కోరారు. ఈ మేరకు మంగళవారం మండల తహసీల్ కార్యాలయంలో ఏటా ఎన్నికల మాదిరి తమకు అవకాశం కల్పించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ నాయబ్ తహసీల్దార్‌కు నవీన్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సోమేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, నల్ల సతీష్, వెంకట్, నర్సింహులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న ఫొటోగ్రాఫర్లు

సంక్షిప్తంగా

అవగాహన

జఫర్‌గఢ్: ఆన్‌లైన్ విద్యుత్ బిల్లుల చెల్లింపు విషయంలో స్థానిక గాంధీ సెంటర్‌లో నేడు (బుధవారం) ఉదయం 8 గంటలకు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు విద్యుత్ ఏఈ విశ్వసాయితీ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం, బిల్‌డెస్క్ తదితర సర్వీసుల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్థికసాయం



పాలకుర్తి: మండలంలోని వల్మిడిలో కొడం సోమనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పాలకుర్తి మండలానికి చెందిన శ్రీ సోమనాథ పద్మశాలీ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేల ఆర్థికసాయం అందజేశారు.

లింగంపల్లిలో..

చిల్పూరు: లింగంపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొడుగు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కండ్లకోలు బాలరాజు, కంకటి నరేందర్, తుత్తరు రాజు, కొత్తూరి రమేష్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన మానసిక వికలాంగులు గాయాల మధు, సోమయ్యలకు 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అందజేశారు. మంగళవారం డి.మహేష్ పెళ్లి రోజును పురస్కరించుకుని సాయం చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి హరీష్ తెలిపారు.

కేసు నమోదు

తరిగొప్పుల: గుడుంబా తయారు చేస్తున్న ఓ మహిళ ఆమె కుమారుడితో పాటు, అందుకు వినియోగించే బెల్లం, పటిక సరఫరా చేసే మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. మండలంలోని బొత్తలపర్రె శివారుకు చెందిన వాంకుడోత్ సత్తెమ్మ, వాంకుడోత్ రమేష్ గుడుంబా తయారు చేస్తుండగా మంగళవారం పట్టుబడినట్లు తెలిపారు. వారిని విచారించగా చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ ప్రవీణ్ బెల్లం, పటిక సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. 40 కేజీల పటిక, 20 కేజీల బెల్లం, 5లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, ఒక ద్విచక్రవాహనం సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కూలిన స్లాబ్



చిల్పూరు: నష్కల్‌లో సోమవారం అర్థరాత్రి పాశం యాకమ్మ -ఏలియా ఇంటి స్లాబ్ విరిగి సైడ్ గోడలు రేకులపై పడ్డాయి. దీంతో పెను ప్రమాదం తప్పింది. బాధితురాలు యాకమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి భోజనం చేసి నిద్రించారు. మధ్య రాత్రి ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో ఇంటిపై పిడుగు పడిందని భయంతో బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నాం. విషయం తెలియగానే సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్, ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, పంచాయతీ కార్యదర్శి స్నేహ కూలిన స్లాబ్‌ను పరిశీలించారు. రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసిన మార్కెట్ డైరెక్టర్

జఫర్‌గఢ్: వడ్డెగూడేనికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్ హనుమకొండలోని బీఆర్‌ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట సోమశేఖర్, స్వామి, జ్యోతి రజిత్ ఉన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయం

జనగామ రూరల్: రాష్ట్రంలో 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ధర్మసమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి గొల్లపల్లి చిరంజీవి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు విశారధన్ మహారాజ్ తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. టార్చి లైట్ గుర్తుకు ఓటు వేసి దీవించాలని కోరారు.

పాలకుర్తి నుంచి ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూడిద సునీల్

పాలకుర్తి టౌన్: ధర్మసమాజ్ పార్టీ పాలకుర్తి నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూడిద సునీల్‌ను డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ మంగళవారం ప్రకటించారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

జఫర్‌గఢ్: ఈ నెల 27న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న బీఆర్‌ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కోరారు. హనుమకొండలోని తన నివాసంలో జఫర్‌గఢ్ మండలానికి చెందిన పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ మూడో సారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 27న స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కడియం శ్రీహరి

మేనిఫెస్టోలో కార్మికుల డిమాండ్లను చేర్చాలి



జనగామ రూరల్: రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో కార్మికుల డిమాండ్లను చేర్చాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.రమ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బోట్ల శ్రీను అధ్యక్షతన జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో పని చేస్తున్న అసంఘటిత రంగ కార్మికులను అన్ని పార్టీలు మర్చిపోతున్నాయని కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నాయని కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్/బచ్చన్నపేట/చిల్పూరు/దేవరుప్పుల: జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల్లో దుర్గామాత వివిధ రూపాల్లో భక్తులకు దర్శమిచ్చారు. బచ్చన్నపేటలో మహిళలు కుంకుమార్చన పూజ చేశారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం వాసవీ కన్యాకపరమేశ్వరీ ఆలయంలో మంగళవారం చండీ పరమేశ్వరీదేవిని చంద్రఘంటాదేవిగా అలకంరించారు. ఈ సందర్భంగా చండీ పరమేశ్వరీ పీఠం వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ అవసరాల ప్రసాద్‌శర్మ మాట్లాడుతూ రూపం మిక్కిలి కల్యాణ కారకం, శిరస్సుపై ధరించిన అర్ధచంద్రుడు అర్ధాకృతలో ఉండడం వల్ల ఆమెకు చంద్రఘంట అని పేరు వచ్చిందన్నారు.



బచ్చన్నపేటలో..



చంద్రఘంటాదేవీగా చండీపరమేశ్వరీ



స్టేషన్‌ఘన్‌పూర్: అమ్మవారికి పూజ చేస్తున్న భక్తులు



చిల్పూరు: మల్కాపూర్‌లో..

'రాజయ్యకు బీఆర్‌ఎస్ బీఫాం ఇవ్వాలి'

స్టేషన్‌ఘన్‌పూర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ అధిష్టానం మరోసారి పునరాలోచించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు పార్టీ నుంచి బీఫారం ఇవ్వాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, స్టేషన్‌ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. డివిజన్ కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, డాక్టర్ రాజయ్య వర్గీయులతో కలిసి ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఏళ్ల తరబడి రాజయ్య నాయకత్వంలో బీఆర్‌ఎస్ అధిష్టానం పిలుపుమేరకు పలు కార్యక్రమాలు చేపట్టామని, అయితే ప్రస్తుతం కడియం వర్గీయులు సమన్వయం చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మాదిగ నేత అయిన రాజన్నకు మరోసారి అవకాశం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఆకుల కుమార్, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, నాయకులు చింత శ్రీను, కుమార్, బాబు, పద్మయ్య, మొగిలి, యాకుబ్, అశోక్, మల్లేష్, నర్సింహ పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లలో మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రచార రథాన్ని నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భర్త భూపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బాలరాజు, కృష్ణారెడ్డి, నాయకులు కూకట్ల మల్లేశం, నాగరాజు, మోహన్‌రెడ్డి, యాకయ్య, వీరస్వామి, కడియం యువసేన మండల అధ్యక్షుడు నర్సింహులు, సోమిరెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.